# సూర్య

www.suryaa.com



## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం । 4 । సెప్టెంబర్ । 2024 । పేజీలు : 10


## చిన్నారి ఔదార్యం..సీఎం ప్రశంస..



2 లో



# అధైర్యపడొద్దు... ఆదుకుంటాం..!



**సీరోల్ ఎస్ఐ నగేష్‌ను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి**



2లో..

మహబూబాబాద్ 3, మేజర్ న్యూస్ (సూర్య) ప్రతినిధి: భారీ వర్షాలతో నష్టపోయిన ప్రజలను ఆదుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించేందుకు ముఖ్యమంత్రి మంగళవారం ఉదయం మహబూబాబాద్ జిల్లాలో పర్యటించారు. అనంతరం మహబూబాబాద్ జిల్లాలోని మరిపెడ మండలంలోని పురుషోత్తమయా మిగతా 2లో..



- బాధితులకు అండగా ఉంటాం
- భారీ వర్షాలతో జిల్లాలో 4 గురు ప్రాణాలు కోల్పోయారు
- చనిపోయిన కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున పరిహారం
- జిల్లాలో 30వేల ఎకరాల్లో పంట నష్టం
- నష్టం వాటిల్లిన ప్రతి ఎకరానికి 10 వేల సాయం
- 680 మందికి పునరావాసం కల్పించాం
- ప్రజలకు అండగా నిలిచిన ఎస్ఐ నగేష్‌కి సీఎం అభినందనలు
- జాతీయ విపత్తుగా ప్రకటించాలని ప్రధానికి లేఖ
- నష్టాన్ని పరిశీలించడానికి ప్రధాన మంత్రి రావాలి
- హైడ్రా తరహాలో మహబూబాబాద్ లో అమలు చేయాలి
- చెరువులు,నాలలు ఆక్రమణల జాబితా సిద్ధం చేయాలి
- అక్రమ నిర్మాణాల వల్లనే ఖమ్మంలో వరదలు వచ్చాయి
- వరద బాధితులకు సాయం కోసం ముందుకు రావాలి
- మహబూబాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి

### కష్టాన్ని నమ్ముకుంటే....

# కాలమే కాటేసింది

- సుమారు 15 లక్షల విలువగల కోళ్ళు నష్టం
- ప్రభుత్వం ఆదుకోకపోతే ఆత్మహత్య శరణ్యమంటున్న బాధితులు

4 లో







# వావిలాలలో ఘోర రోడ్డు ప్రమాదం

- ముగ్గురు దుర్మరణం
- నలుగురికి తీవ్ర గాయాలు
- లారీ డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రధాన కారణం
- బస్సు ఎక్కిన 20 నిమిషాల్లోనే దుర్ఘటన

పాలకుర్తి సెప్టెంబర్ 3 మేజర్ న్యూస్: మండలంలోని వావిలాల శివారు రైస్ మిల్లు మూలమలుపు వద్ద మంగళవారం ఉదయం 8-20 నిమిషాలకు జరిగిన అత్యంత ఘోర ప్రమాదం మండల ప్రజల్ని ఉలిక్కిపాటుకు గురిచేసింది. పాలకుర్తి నుండి ఎనిమిది మిగతా 2లో..

# అధైర్యపడొద్దు.. ఆదుకుంటాం...!



మొదటి పేజీ తరువాయి..

గూడెం వద్ద ఆకెరు కాలువ పొంగి వరద ప్రహవాహనికి 365 హైవే రహదారి తెగిపోవడంతో దానిని పరిశీలించారు.ఆకెరు వరదతో మునిగి తీవ్రంగా నష్టపో యిన సీతారాం తండా ను పరిశీలించారు. దెబ్బతిన్న ఇళ్లలోకి వెళ్లి పరిశీ లిం చారు. బాధితులతో మాట్లాడి వారిని ఓదార్చారు. అనంతరం మహబూ బాబాద్ కలెక్టరేట్లో వరద నష్టాలపై సమీక్ష సమావేశం సమీక్షించారు. ఎడతెరిపి లేని వర్షాలు వరద బీభత్సం తీవ్ర నష్టం మిగిల్చిందని ప్రధాని నరేంద్ర మోదీ ఈ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించి తక్షణ సహాయము అందించాలని విజ్ఞప్తి చేశారు.జరిగిన నష్టాన్ని పరిశీలించడానికి తెలంగాణా రాష్ట్రానికి రావాలని ప్రధానమంత్రి ని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.28 సెంటి మీటర్ల వర్షం కురిసినప్పటికి అప్రమత్తంగా వ్యవహరించారన్నారు.అయినా ప్రాణ నష్టం జరగడం బాధాకరమన్నారు.680 మందికి పునరావాసం కల్పించినట్లు తెలిపారు.జల ప్రలయంలో మృతి చెందిన ప్రతి ఒక్కరికీ 5 లక్షల రూపాయల పరిహారం అందిస్తామన్నారు. మరిపెడ మండలం లోని పురుషోత్తమాయగూడెం ఆకేరు వాగులో మృతి చెందిన తండ్రి కూతురు కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామన్నారు.వరద ప్రవాహంలో సర్వం కోల్పోయిన మూడు తండాలకు చెందిన ప్రజలకు సురక్షిత ప్రాంతంలో ఒకే చోట కాలనీ రూపంలో ఇల్లు నిర్మించి ఇస్తామని, ఆదర్శ కాలనిగా తీర్చిది ద్దలన్నారు. వరదల్లో మృతి చెందిన పశువులకు రూ 50 వేలు, మేకలు,గొర్రెలకు నష్టపరిహారం అందిస్తామన్నారు.





వరద ప్రవాహంలో 30వేల ఎకరాలలో పంటల నష్టం జరిగిందని ప్రతి ఎకరాకు పదివేల రూపాయల పంట పరిహారం అందిస్తామన్నారు. ధ్వంసమైన రహదారులు ఇల్లు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా సహాయాన్ని అందిస్తామని తెలిపారు. హైదరాబాద్ లో హైడ్రా తరహా ప్రక్రియను మహబూబాబాద్ లో కూడా అమలు చేస్తామన్నారు.నష్టం జరిగిన ప్రాంతాల్లో సహాయక చర్యల కోసం ఇతర ప్రాంతాల నుండి అధికారులను రప్పించుకోవలన్నారు. వరదల కు ముంపు గురైన ప్రజలకు అండగా నిలిచిన ఎస్సై నగేష్ కి అభినందనలు తెలిపారు. దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని ,కూలిపోయిన విద్యుత్ లైన్లను తక్షణమే పునరుద్ధరణ పనులు చేపట్టాలన్నారు.

వరద ప్రమాద ప్రాంతాలు,ప్రమాదానికి కారణాలు,వాటిని ఎదుర్కొన్న తీరుపై బ్లూబుక్ ను తయారు చేసుకోని వాటిని కలెక్టరేట్ లో ఉంచాలన్నారు. ప్రభుత్వ భూములు కుంటలు చెరువులను యధేచ్ఛగా కబ్జా చేసిన భూ కబ్జాదారుల పై చర్యలు తీసుకుంటామన్నారు.చెరువుల ఆక్రమణ పై రాష్ట్ర వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ చేపట్టనున్నట్లు తెలిపారు. చెరువుల ఆక్రమణ ఎంతటి వారున్న వదలం మన్నారు. చెరువులు,నాలాలఅక్రమ నిర్మాణల జాబితా సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. సీఎం ముఖ్య సలహాదారు వెం నరేందర్ రెడ్డి,మంత్రులు దనసిరి అనసూయ సితక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ఎంపీ బలరాం నాయక్,ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా.రాంచంద్రు నాయక్,ఎమ్మెల్యే మురళి నాయక్,కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకేన్,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి,జిల్లా అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీరోల్ ఎస్ఐ నగేష్‌ను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి

కురవి సెప్టెంబర్ 3, మేజర్ న్యూస్ (సూర్య):సీరోల్ ఎస్ఐ ని సిఎం రేవంత్ రెడ్డి అభినందించారు. మంగళవారం ఖమ్మం, మహబూబాబాద్ జిల్లా లోని వరదబాధితులను,ముంపుప్రాంతాలను సి ఎం రేవంత్ రెడ్డి సందర్శించారు.వివరాల్లోకి వెళితే గత మూడు రోజుల క్రితం కురిసిన భారీ వర్షంతో మరిపెడ మండలంలోని సీతారాం తండాను వరద ముంచెత్తడంతో సమాచారం అందుకున్న సీరోల్ ఎస్ఐ నగేష్ తన సిబ్బందితో వెళ్ళి ప్రజలను ఎత్తైన ప్రదేశంలోకి తరలించడంతో పాటు ఓ వృద్ధురాలిని స్వయంగా ఎస్ఐనగేష్ జోలె కట్టి ఎత్తుకొని వెళ్ళారు. ఈ క్రమంలో ప్రాణాలకు తెగించి ఎస్ఐ చూపిన ధైర్య సాహసాలను గుర్తించి ఎస్ఐ నగేష్ ను సీఎం రేవంత్ రెడ్డి శాలువాతో సత్కరించారు.

## చిన్నారి ఔదార్యం.. సీఎం ప్రశంస..

మహబూబాబాద్ సూర్య ప్రతినిధి 3, మేజర్ న్యూస్ (సూర్య) : మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన పదో తరగతి విద్యార్థిని ముత్యాల సాయి సింధు వరద సహాయక కార్యక్రమాల కోసం తన ఔదార్యాన్ని చాటుకున్నారు. వరదల్లో సర్వం కోల్పోయిన కుటుంబాలను ఆదుకోవడంలో ప్రభుత్వానికి అండగా నిలవడానికి తన కిట్టీ బ్యాంకులో పొదుపు చేసుకున్న3 వేల రూపాయలను ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా అందించారు. మహబూబాబాద్ కలెక్టరేట్ లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని కలిసి ఈ సహాయాన్ని అందజేయగా ముఖ్యమంత్రి ఆ అమ్మాయిని అభినందించారు.

# వావిలాలలో ఘోర రోడ్డు ప్రమాదం



మొదటి పేజీ తరువాయి..

గంటలకు బయలుదేరిన తొర్రూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు వావిలాల శివారు రైస్ మిల్లు వద్ద ఉన్న మూలమలుపు తిరుగుతుండగా ఎదురుగా వస్తున్న లారీ బస్సును ఢీకొట్టడంతో అక్కడికక్కడే ఇద్దరు ప్రాణాలు కోల్పోగా మరో వృద్ధ మహిళ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు స్థానికులు,పోలీసులు తెలిపారు. మంగళవారం ఉదయమే ఈ ఘటన జరగడంతో మండలంలో అనేక గ్రామాలు ఉలికిపాటుకు గురి అయ్యారు. ఉద్యోగాలకు పోయే వాళ్ళు కొందరైతే, అవసరాల కోసం వెళ్లే వాళ్ళు ఎంతోమంది. నలుగురు క్షతగాత్రులు తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్నారు. ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటలకు పాలకుర్తి నుండి తొర్రూర్ కు తొర్రూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు పాలకుర్తి నుండి బయలుదేరి సుమారు 20 నిమిషాలు కాకముందే ప్రమాదానికి గురైన వార్తలు తెలియడంతో స్థానికులు, బాధిత కుటుంబ సభ్యులు రోదనలు మిన్నంటాయి. ఈ దుర్ఘటనలో పాలకుర్తి కి చెందిన ఎండి నసీమ (50) సంవత్సరాలు అక్కడికక్కడే మృతి చెందగా, తొర్రూరు మండలం వెలికట్ట శివారు టిక్యా తండాకు చెందిన హేమాని (55) సంవత్సరాలు అక్కడికక్కడే దుర్మరణం చెందారు.బుజ్జమ్మ మృతుడు హిమానీ భార్య తీవ్ర గాయాలు కాగా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందారు. వీరితోపాటు కొత్తగూడెం మండలం ఇల్లందు కు చెందిన సత్యవతి. వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన పోలేపల్లి భూలక్ష్మి. పాలకుర్తి మండలం నారబోయిన గూడెం గ్రామానికి చెందిన తిరుపెళ్లి నాగమ్మ .తొరూరు మండలం వెలికట్ట గ్రామానికి చెందిన జాటోతూ బాలాజీలు తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో ్చచినట్లు కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపారు.బాధిత కుటుంబాలను స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి .కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. సిపిఐ ఎం.ఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిళ్ళ రమేష్ రాజా. జిల్లా కార్యదర్శి గుమ్మడిరాజుల సాంబయ్య. క్షతగాత్రులను పరమార్శించి మృతుల కుటుంబాలకు సంతాపాన్ని తెలియజేశారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



గీసుగొండ సెప్టెంబర్ 3 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని విశ్వనాథపురం గ్రామానికి చెందిన జన్ను కొమురమ్మ ఇటీవల మరణించారు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ జిల్లా నాయకులు,ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి పంపిన 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ జిల్లా నాయకులు వీరగోని రాజ్ కుమార్ బాధిత కుటుంబానికి అందచేశారు. కార్యక్రమంలో మాదాసి రాంబాబు,గ్రామ పార్టీ అధ్యక్షులు బద్రు తిరుపతి,కొమురయ్య, రమేష్ ,సతీష్, నరేష్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షులుగా దుంకదువ్వ రంజిత్



చెన్నారావుపేట సెప్టెంబర్ 3 (సూర్య మేజర్ న్యూస్): బిజెపి మండల అధ్యక్షులుగా లింగాపురం గ్రామానికి చెందిన దుంకదువ్వ రంజిత్ ను నియమించినట్లు బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డిలు తెలిపారు. ఈ మేరకు బిజెపి మండల అధ్యక్షులుగా రంజిత్ ను నియమిస్తున్నట్లు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రంజిత్ మాట్లాడు తూ బిజెపి పార్టీలో తన పనితనాన్ని చూసి తన పై ఉన్న నమ్మకంతో చెన్నారావుపేట బిజెపి మండల అధ్యక్షులుగా నియమించినందుకు జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, నర్సంపేట బిజెపి నియోజకవర్గ నాయకులు, చెన్నారావుపేట మండల నాయకులు, వివిధ మోర్చాల నాయకులకు ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి గ్రామంలో వైద్య శిబిరాలు

### ఇంటి చుట్టూ ప్రక్కల పరిశుభ్రత పాటించాలి

### డాక్టర్ అరుణ్ కుమార్



ఖానాపూరం సెప్టెంబర్ 03,సూర్య మేజర్ న్యూస్ : ఖానాపూరం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్ ఆదేశాల మేరకు హెల్త్ క్యాంపులు మరియు హౌస్టుహౌస్ రివర్ సర్వే నిర్వహించారు. కొత్తూరు సబ్ సెంటర్ లోని రాగంపేటలో పల్లె డాక్టర్ డాక్టర్ కల్పన ,అశోక్ నగర్లోని చిలకమ్మ తండాలో పల్లె డాక్టర్ రాకేష్ ధర్మరావుపేటలో పల్లె డాక్టర్ డాక్టర్ సునీత వైద్య శిబిరాలుఏర్పాటు చేసి బిపి, షుగర్ పరీక్షలు మరియు జ్వర పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగింది.రాగంపేటలో వైద్య శిబిరాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు వర్షాకాలంలో వచ్చే వైరల్ ఫీవర్స్ దోమల ద్వారా వచ్చే మలేరియా, డెంగ్యూ చికెన్ గునియా లాంటి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇంటి చుట్టుపక్కల నీరు నిలవకుండా చూడాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలనికాచి చల్లార్చిన నీరు త్రాగాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డి సబ్ సెంటర్ల వైద్య సిబ్బంది హెల్త్ అసిస్టెంట్ భాస్కర్ ఏఎన్ఎమ్ లు రజిత, సుజాత ,రమ ఆశాలు సంధ్య, సులోచన సుమలత వెంకటమ్మ, కౌసల్య, భారతి, సుజాత ,పవిత్ర మొదలగు వారుతదితరులు పాల్గొన్నారు



## కట్టయ్య పల్లెలో యువకుల శ్రమదానం

చెన్నారావుపేట సెప్టెంబర్ 3 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని అక్కల్ చెడ గ్రామ శివారులోని కట్టయ్య పల్లెలో యూత్ సభ్యులు గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి మంగళవారం శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని యూత్ సభ్యులు రోడ్లకు ఇరువైపులా ఉన్న ముళ్ల కంపలను తొలగించారు. అలాగే చెత్తాచెదారం లేకుండా శుభ్రం చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యం చేరాలు, యూత్ సభ్యులు కాటి హరీష్, జినికరి రాజ్ కుమార్, మేకల సాయి, కాటి వంశీ, శశాంక్, జ్ఞానేశ్వర్, కాటి శివ, శ్రీనాథ్, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో ఓటర్ల జాబితాలో పేర్లు సరి చూసుకోవాలి

### ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు



పరకాల రూరల్ సెప్టెంబర్ 3 మేజర్ న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు పరకాల మండలంలోని 10 గ్రామాలలో ఓటర్ల జాబితాలో ఉన్న పేర్లు తప్పిదాలు ఉంటే పంచాయతీ కార్యదర్శుల వద్ద సరి చూసుకోవాలని పరకాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ననుసరించి రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 6 వ తేదీన గ్రామ పంచాయతీ వార్డ్ ల వారీగా ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందని అందులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే 7 వ తేదీ నుండి 13 వ తేదీ తేదీ వరకు పంచాయతీ కార్యదర్శి ద్వారా రెవెన్యూ డివిజనల్ అధికారి కి సమర్పించాలని 19 వ తేదీ వరకు వాటిని పరిశీలించి పరిష్కరించి 21వ తేదీన ఫైనల్ ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందని సహాయ ఎన్నికల అధికారి పెద్ది ఆంజనేయులు తెలిపారు. ఓటర్ల జాబితా విషయంలో మండల పరిధిలోని ప్రజా ప్రతినిధులతో అవగాహన సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని యంపిడీఓ తెలిపారు..

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జీఎస్ఆర్



శాయంపేట, సెప్టెంబర్ 3, ( సూర్య న్యూస్) : మండల కేంద్రానికి చెందిన నడిగట్టు బుచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో మంగళవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి బుచ్చయ్య చిత్రపటానికిపూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, చిందం రవి, ప్రపంచ రెడ్డి, మారేపల్లి రవీందర్, వడ్డేపల్లి శ్రీనివాస్, భాషని మార్కండేయ, రాజేందర్,కట్టయ్య,బాబు, నడిగట్టు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## తాళ్ల సునీల్‌కు గద్దర్ అవార్డు బహూకరణ

### సునీల్ ను అభినందిస్తున్న పలువురు



చెన్నారావుపేట సెప్టెంబర్ 3 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని కోనాపురం గ్రామానికి చెందిన తాళ్ల సునీల్ గద్దర్ అవార్డును అందుకున్నారు. కోనాపురం గ్రామ కన్నబిడ్డ, నర్సంపేట ముద్దుబిడ్డ, చిన్నతనం నుండే కలలపై మక్కువతో పాటలు పాడుతూ అంచలంచలుగా ఎదిగారు. నేడు రచయితగా గాయకుడిగా తన మాట పాటతో ప్రజలను చైతన్య పరుస్తూ తెలంగాణ సాంస్కృతిక సారధి నర్సంపేట టీం లీడర్ గా, వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ గా ఎనలేని సేవలు అందించారు. ఇంతకాలం కళారంగానికి మరిన్ని సేవలను అందిస్తూ పాట మీద మమకారంతో గద్దర్ అన్నను స్ఫూర్తిగా తీసుకొని చాలామంది కళాకారులను వెలుగులోకి తీసుకొచ్చి తనదైన ముద్ర వేసుకున్న సకల కళా కోవిదుడు తెలంగాణ ఉద్యమ కారుడు, కళాకారుడు, నర్సంపేట లెజెండ్ రచయిత, గాయకుడు తాళ్ల సునీల్. తొర్రూర్ లో గిద్దె గళం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గద్దర్ అవార్డును అందజేశారు. అలుపెరగకుండా పాటతో పయనమై వరంగల్ జిల్లాకే పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చి ఎందరో కళాకారులకు ఆదర్శంగా నిలుస్తున్న తాళ్ల సునీల్ కు గద్దర్ అవార్డు రావడం పట్ల పలువురు ప్రశంసలు కురిపిస్తూ అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నన్ను ఈ స్థాయిలో నిలబెట్టిన కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత డాక్టర్ పసునూరి రవీందర్ కు సహాయ, సహకారాలు అందించిన సినీ గేయ రచయిత వరంగల్ శ్రీనివాస్, మిట్టపల్లి సురేందర్, అంబటి శ్రీనివాస్, యోచన, గోనె యువరాజు, దార దేవేందర్, గిద్దె రాంనర్సయ్య, పడిదం రాజేందర్, నెల్లుట్ల సుమన్ జూపాక శివ, గాదెపాక బాబు, బరిగెల రవీందర్ కిషన్, రంజిత్, పరమేష్, బిక్షపతి, అనుమకొండ, తదితరులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బిఆర్ఎస్ నాయకుల పై దాడి సిగ్గుచేటు

### సీఎం బాధ్యత వహించాలి

### సిరిసె శ్రీకాంత్ - బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు



గీసుగొండ సెప్టెంబర్ 3 మేజర్ న్యూస్ (సూర్య): ఖమ్మంలో బిఆర్ఎస్ నాయకుల పై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడాన్ని గీసుగొండ మండల యూత్ అధ్యక్షుడు సిరిసే శ్రీకాంత్ ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రులు హరీష్ రావు, పువ్వాడ, సబితా ఇంద్రారెడ్డి వాహనాలపై దాడి చేయటం కాంగ్రెస్ అసహనానికి నిదర్శనమని అన్నారు.ప్రజలకు సాయం చేయటం చేతగాక సాయం చేస్తున్న వాళ్లను చూసి ఓర్వలేకే ఈ దాడి చేశారని మండిపడ్డారు.ప్రజలకు సేవ చేయటం చేతకాదు, చేసే వాళ్లపై దాడి చేయటం ఏంటని ప్రశ్నించారు. బిఆర్ఎస్ నేతలపై జరిగిన దాడికి ముఖ్యమంత్రి ,కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.ప్రజల వద్దకు బీఆర్ఎస్ శ్రేణులను వెళ్లకుండా ఆపలేరని,కాంగ్రెస్ చేతగాని పాలనను ప్రజలు గమనిస్తున్నారని,సరైన సమయంలో బుద్ధి చెప్తారని అన్నారు.

## వరదలో చిక్కుకున్న వృద్ధులను కాపాడిన జర్నలిస్ట్ జీలుకర శ్రీధర్ కు ఘన సన్మానం



నెల్లికుదురుసెప్టెంబర్ 3 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని రావిరాల గ్రామంలో గత రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలతో రావిరాల గ్రామ చెరువు కట్ట తెగిపోవడంతో గ్రామంలోకి భారీ వరద నీళ్ల రావడంతో ఇంట్లో ఇద్దరు వృద్ధులు చిక్కుకున్న ఆ ఇద్దరు వృద్ధుల అరుపులు విని వరద నీళ్లను లెక్కచేయకుండా వరదలోకి దిగివృద్ధుల ఇంటిపైనుండి లోపలికి వెళ్ళి,ఇద్దరి వృద్ధులను కాపాడినందుకుమంగళవారం మండల కేంద్రంలో వివిధ రాజకీయ ప్రజాసంఘాలజర్నలిస్ట్ లు సమిష్టిగా శ్రీధర్ నిఘనంగా శాలువా కప్పి సన్మానం చేశారు.

# ఉప్పొంగిన గోదావరి

## నీట మునిగిన 163వ జాతీయ రహదారి

## తెలంగాణ -చత్తీస్గడ్ రాష్ట్రాలకు నిలిచిన రాకపోకలు



వాజేడు సెప్టెంబర్ 3 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వాజేడు మండలంలోని ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు, పొంగిపొర్లుతున్నాయి. అంతేకాకుండా ఎగువ ప్రాంతాల్లో ప్రాజెక్టులు గేట్లు ఎత్తడం తో దిగువ ప్రాంతాల్లోనే ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు ప్రాంతం నుంచి వచ్చే నీటితో గోదావరి ఉప్పొంగి ప్రవహిస్తూ ప్రమాదకర స్థాయిని మించింది . గోదావరి పోటు కు 163 వ జాతీయ రహదారి టేకులగూడెం వద్ద పూర్తిగా నీట మునిగింది. దీనితో తెలంగాణ– చతిస్గడ్ రాష్ట్రాల మధ్య రాకపోకలు స్తంభించాయి. ముందస్తు జాగ్రత్త చర్యగా పేరూరు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ బార్కెడ్ లను ఏర్పాటు చేసి హెచ్చరికలు జారీ చేశారు.

## మండల వ్యాప్తంగా వైద్య శిబిరాలు ఏర్పాటు



వాజేడు సెప్టెంబర్ 3 మేజర్ న్యూస్ సూర్య :ములుగు జిల్లా వాజేడు మండలంలోని ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు గ్రామాలలో విష జ్వరాలు ప్రభలే అవకాశం ఉన్నందున వైద్యాధికారులు వైద్య శిబిరాలను మండల వ్యాప్తంగా ఏర్పాటు చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలోని వైద్య సిబ్బందితో గడపగడపకు సర్వే నిర్వహించి పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు వాజేడు ప్రాథమిక వైద్యాధికారి కొమరం మహేందర్ తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రతి ఇంటి ఆవరణలో నీటి నిలువలు ఉండకుండా చూసుకోవాల్సిన అవసరం గ్రామాలలో ప్రజలకు ఉందని తప్పనిసరి అని డాక్టర్ గ్యానస సూచించారు. అంతేకాకుండా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసిన గ్రామాలలో జ్వర పీడితుల వివరాలు సేకరించి వారికి కావలసిన మందులను అందజేశారు .ఈ కార్యక్రమంలో పల్లె దావకాన డాక్టర్ గ్యానస హెల్త్ సూపర్వైజర్ కోటిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్లు చిన్న వెంకటేశ్వర్లు, శేఖర్ ఏఎన్ఎం లు మరియు ఆశ సిబ్బంది పాల్గొన్నారు

# కష్టాన్ని నమ్ముకుంటే....కాలమే కాటేసింది

## సుమారు 15 లక్షల విలువగల కోళ్లు నష్టం

## ప్రభుత్వం ఆదుకోకపోతే ఆత్మహత్య శరణ్యమంటున్న బాధితులు

నెల్లికుదురుసెప్టెంబర్ 3 మేజర్ న్యూస్(సూర్య): చదువుకున్న చదువుకి ఉద్యోగం రాక కష్టాన్ని నమ్ముకుని కుటుంబంవెల్లబుచ్చే క్రమంలో కాలమే కాటేసిందనిబాధితులు కన్నీటి పర్యంతమయ్యారు. గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగామండలంలోని మునిగలవీడు గ్రామానికి చెందినచిన్నబోయిన సతీష్ కుచెందిన కోళ్ల ఫారంపూర్తిగా నీట మునిగి తీరని లోటును మిగిల్చింది. మంగళవారం విలేకరులతో బాధితులు సతీష్ అనితదంపతులు మాట్లాడుతూ వరదకారణంగా సుమారు 10 నుంచి 15 లక్షలనష్టం వాటిల్లిందని బాధితులు వాపోయారు. కోళ్ల ఫారం లోని కోళ్లు మొత్తం చనిపోయాయని,కోళ్లకు ఫీడింగ్ ఇవ్వడానికితెచ్చి పెట్టుకున్న దాన మొత్తంనీట మునిగిందని,ఈ వరదతో తనకు తీవ్ర నష్టాన్నిసృష్టించిందని, ప్రభుత్వం ఆదుకోకపోతే ఆత్మహత్య శరణ్యమని కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. స్థానిక వెటర్నరీ డాక్టర్ సోమ శ్రీనివాస్ పరిశీలనకు వెళ్లి నిజంగానే వరద ఉధృతి తట్టుకోలేక కోళ్లు మృతి చెందినట్లు



తెలిపారు.బాధితుల నష్టం గురించిపై అధికారులకు తెలిపిన్యాయం జరిగేలా నష్టపరిహారంఇచ్చే దిశగాసహకరిస్తామని అన్నారు.





## ఇక్కట్లు పడుతున్న ప్రజల

## సమస్యలను పరిష్కరించాలి: కొప్పు శ్రీనివాస్

నెల్లికుదురుసెప్టెంబర్ 3 మేజర్ న్యూస్(సూర్య): గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని ప్రజలసమస్యలను వెంటనే పరిష్కరించాలని స్థానిక నాయకులు కోరారు. మంగళ వారం మండలంలోని నరసింహుల గూడెం,మదనతుర్తి,టీక్య తండాలలో ఇండ్లు, కరెంటుస్తంభాలు ,పంట పొలాలు వర్షాలకునీట మునిగాయని,మదనతుర్తి గ్రామానికి వెళ్లే రోడ్డు కొట్టుకుపోయి తీవ్ర నష్టం వాటిల్లిందని,గ్రామ పరిధిలోని టీక్యతండపూర్తి స్థాయిలో దెబ్బతిని,దుండి తిరుపతమ్మ ఇల్లు కోల్పోయిందనిగ్రామస్తులు వాపోయారు.నరసింహుల గూడెం లోదాసరి సూరయ్య,పగిడి పాల బక్కయ్య ఇండ్లు ధ్వంసం కావడంతో పంచాయతీ కార్యదర్శి మణిదీప్ పర్యవేక్షించారు.



అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరారు. గ్రామస్తుల వెంటఎండి మౌలానా, జగ్జీవన్,బానోతు నరేష్,భానోత్ యాకన్నా, వాంకుడోత్ బాలాజీ,గుగులోతు మహేష్,గుగులోతు మోతిలాల్,గుండపాక ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

# బస్సు ప్రమాద మృతులకు ఎక్స్గ్రేషియా చెల్లించాలి

## క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి

## ప్రభుత్వ ఆసు పత్రిలో 24 గంటలు వైద్య సేవలు అందించాలి

## పాలకుర్తిలో పోస్టుమార్టం సౌకర్యం కల్పించాలి

## సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ డిమాండ్

పాలకుర్తి సెప్టెంబర్ 03 మేజర్ న్యూస్: మండలం లోని వావిలాల గ్రామ శివారు రైస్ మిల్ వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు 25 లక్షల రూపాయల చొప్పున ఎక్స్గ్రేషియా చెల్లించాలని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ డిమాండ్ చేసింది. రోడ్డు ప్రమాద విషయాన్ని తెలుసుకున్న ఆ పార్టీ నాయకులు ఘటన స్థలాన్ని సందర్శించారు. పాలకుర్తి ఆసుపత్రిలో ప్రమాదానికి గురైన బాధితులను పరామర్శించారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య మాట్లాడుతూ... ఈ ఘటన పట్ల విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారని, వారికి ఒక్కో కుటుంబానికి 25 లక్షల చొప్పున ఎక్స్రేషియా చెల్లించాలని, గాయపడిన బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పాలకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటల వైద్య సేవలు అందడం లేదని, దీంతో గ్రామీణ పేదలు వైద్యం సేవలు అందుకోలేక ఆర్థికంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పూర్తిస్థాయిలో డాక్టర్ల రిక్రూట్మెంట్ చేయాలని, డిప్యూటేషన్లను రద్దుచేసి పాలకుర్తి ప్రజానీకానికి వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పేరుకే 24 గంటల ఆసుపత్రిగా ఉందని, గత పాలకులు 100 పడకల ఆసుపత్రిగా మారుస్తామని వాగ్దానం చేసి విస్మరించారని గుర్తు చేశారు. కనీసం పోస్టుమాష్టం సేవలు అందడం లేదని, జనగామ ఏరియా ఆసుపత్రికి వెళ్లాల్సి వస్తుందని తెలిపారు.

**ఎమ్మెల్యే గారు తక్షణం చర్యలు తీసుకోండి**

ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అందడం లేదని, పూర్తిస్థాయిలో ప్రజలకు వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి సీపీఐ (ఎం ఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల





సాంబయ్య విజ్ఞప్తి చేశారు. గతాలో పాలకుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత పాలకులు మాయమాటలు చెప్పి ఇక్కడి ప్రజలకు అన్యాయం చేశారని తెలిపారు. ఇక్కడ ప్రజలు మిమ్మల్ని ఆదరించారని మీపై నమ్మకాన్ని పెట్టుకున్నారని, పూర్తిస్థాయిలో సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా నాయకులు జీడి సోమయ్య, తాల్లపల్లి మల్లయ్య మండల కార్యదర్శి కనకటి కళింగరాజు తదితరులు ఉన్నారు.

## ఉత్తమ ఫలితాల సాధనకు

# ఉపాధ్యాయులు కృషి చేయాలి

### కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 3 (మేజర్ న్యూస్);విద్యార్థులు అభ్యసన సామర్థ్యాలపై పట్టు సాధించేంతవరకు ఉపాధ్యాయులు నిరంతర కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.నవంబర్ లో జాతీయ వ్యాప్తంగా నిర్వహించే నేషనల్ అచీవ్మెంట్ సర్వే 2024 లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడానికి ప్రణాళిక రూపకల్పనపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించే లక్ష్యంతో జిల్లా విద్యాశాఖ అధికారులు వివిధ సంక్షేమ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలల ప్రిన్సిపల్స్ , ఉపాధ్యాయులకు గూగుల్ మీట్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ ఎన్ఏఎస్ -2024 పరీక్ష నిర్వహించనున్న 3,6,9 తరగతుల విద్యార్థుల ప్రతిభా సామర్థ్యాలను పెంపొందించడానికి ప్రత్యేక దృష్టి పెట్టాలని, దాని కనుగుణంగా ప్రశ్నాపత్రాలను రూపొందించి ప్రతివారం చివరి రోజున స్లిప్ టెస్ట్ నిర్వహించాలన్నారు.అందుకు విద్యార్థులు సిద్ధమయ్యేలా ముందుగా సబ్జెక్టు వారిగా క్వశ్చన్ బ్యాంక్ తయారు చేసి వారికి సంపూర్ణ అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను కోరారు.ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లోని ప్రతి విద్యార్థి పట్ల శ్రద్ధ తీసుకోవాలన్నారు. విద్యార్థికి అర్థమయ్యే రీతిలో ప్రశ్నాపత్రం రూపొందిస్తూ సమాధానాలను రాబట్టే విధంగా ప్రోత్సహించాలన్నారు. మల్టిపుల్ ఛాయిస్ వంటివి ఉపాధ్యాయులు తయారుచేసి విద్యార్థులకు అవగాహన పరచాలన్నారు. నిరంతర సాధన తోనే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు అని అందుకు ప్రణాళిక బద్ధంగా తరగతి బోధన, అభ్యసన ఫలితాల సాధన, నిరంతర మూల్యంకనాలను కొనసాగించవలసిన అవసరం ఉందన్నారు. విద్యలో విద్యార్థికి మెలకువలు నేర్పించాలని, విద్య పై పట్టు సాధించే విధంగా సంసిద్ధం చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, విద్యాశాఖ అధికారి రాము, అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్ అన్ని సబ్జెక్టుల జిల్లా రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.

# మట్టి విగ్రహాలతోనే పర్యావరణ పరిరక్షణ

### మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



ములుగు, సూర్యప్రతినిధి సెప్టెంబర్ 3 (మేజర్ న్యూస్): మట్టి విగ్రహాల ఏర్పాటుతోనే పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ అన్నారు. వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాల తయారీలో కృత్రిమ రంగులు, రసాయనాల వినియోగం వల్ల జల వనరులు కాలుష్యానికి గురవుచున్నాయని, అందుచే కృత్రిమ రంగులు, రసాయనాలతో చేసిన విగ్రహాలను మానివేసి మట్టితో చేసిన విగ్రహాలను పూజించి చెరువులను కలుషితం కాకుండా కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్లో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావులతో కలిసి వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఈ సంవత్సరం, పర్యావరణం పై అవగహన కల్పించేందుకు, మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను ఎర్పాటు చేసుకోని పర్యావరణాని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాలలో భాగాంగ 8 అంగుళాల మట్టి గణపతి లను అందించి పర్యావరణంపై అహగహన కార్యక్రమాలను తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి వారిచే నిర్వహంచడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అవగాహన కార్యక్రమాలలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పర్యావరణ గణేష్ పోస్టర్ల ప్రదర్శన ద్వారా పర్యావరణ సందేశంలతో ప్రదర్శన, ప్రచార కార్యక్రమాలు చేపట్టేందుకు కాలుష్య నియంత్రణ మండలి సిద్ధమౌతుందన్నారు. చెరువుల్లో మట్టి మేటలని తొలిగించటానికి చెరువులో స్వచ్ఛత కాపాడటానికి వినాయక చవితి సందర్భంగా ప్రజలు భక్తులు నడుము బిగించాలని మట్టితో వినాయక విగ్రహాలు తాయారు చేసి భక్తితో చెరువులోకి చేర్చొచ్చని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రతి జిల్లాకు 2000 వేల మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మట్టి విగ్రహాలను పూజించి చెరువులను కలుషితం కాకుండా కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి అధికారి ఎం సుభాష్ నాయక్, కలెక్టరేట్ కార్యాలయ ఏఓ రాజ్ కుమార్, ఎస్సి కార్పొరేషన్ ఈడి తుల రవి, డిపిఆర్ఓ రఫిక్ పాల్గొన్నారు.

### ఖమ్మంలో పారిశుధ్య సేవలు నిర్వహణకు బల్దియా సిబ్బంది

#### మేయర్ కమిషనర్ ఆదేశాల మేరకు పారిశుధ్య సేవల నిర్వహణ




వరంగల్ టౌన్ సెప్టెంబర్ 03, మేజర్ న్యూస్: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఖమ్మం జిల్లాను వరదలు ముంచెత్తడంతో తద్వారా ఏర్పడిన బురదను తొలగించి అక్కడి ప్రజలకు పారిశుధ్య సేవలు అందించడానికి మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయం నుండి పారిశుధ్య సిబ్బంది బయలుదేరి వెళ్లినట్లు బల్దియా ముఖ్య ఆరోగ్య అధికారి డాక్టర్ రాజేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర మేయర్ గుండు సుధారాణి , కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే ల ఆదేశం మేరకు బల్దియా కు చెందిన 150 మంది పారిశుధ్య సిబ్బంది తో పాటు 10 స్వచ్ఛ ఆటోలు 5 ట్రాక్టర్లు ఒక రోబో (బాబ్ కార్ట్) పంపడంతో పాటు సిబ్బందికి పనిముట్ల తో పాటు వర్షం నుండి రక్షణకు రెయిన్ కోట్లు దుప్పట్లను అందజేసినట్టు తెలిపారు. అదేవిధంగా ఆహార పొట్లను కూడా అందజేయనున్నట్లు సి ఎం హెచ్ ఓ తెలిపారు.కార్యక్రమంలో సానిటరీ సూపర్వైజర్లు భాస్కర్ , నరేందర్ సానిటరీ ఇన్స్పెక్టర్లు శ్యామ్, రాజ్ , సంపత్ రెడ్డి , అనిల్ చీకటి ప్రకాష్ , జవాన్లు కొత్తకొండ శీను, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



## మట్టితో చేసిన గణేష్ విగ్రహాలని పూజకు వినియోగించాలి

### పర్యావరణ కాలుష్య నియంత్రణకు సహకరించాలి

జనగామ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 03, మేజర్ న్యూస్: వినాయక చవితి పండుగ పురస్కరించుకొని ప్రజలు మట్టి వినాయక ప్రతిమ లనే వినియోగించాలని కాలుష్య నియంత్రణకు సహకరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ విజ్ఞప్తి చేశారు.మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణకాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను వినియోగించాలని రూపొందించిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాల తయారీలో కృత్రిమ రంగులు, రసాయనాలతో ఉన్న ప్రతిమలను వినియోగించ రాదన్నారు. జల వనరులు, జీవరాశులు కాలుష్యానికి గురవుతున్నాయని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. కృత్రిమ రంగులు,రసాయనాలతో చేసిన విగ్రహాలను మానివేసి మట్టితో చేసిన విగ్రహాలను పూజించి చెరువులను, జల వనరులుకలుషితం కాకుండా చూడాలని, జల జీవరాశులను కాపాడుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 8అంగుళాల మట్టి గణపతి ప్రతిమలను కాలుష్యం మండలి అందించనున్నదని జిల్లాకు 2 వేల మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పర్యావరణ కాలుష్యనియంత్రణ మండలి జిల్లా అధికారిని ఆర్. సునీత,సిబ్బంది పాల్గొన్నారు

### ప్రజా సేవ చేయాల్సిన సమయంలో...

# ప్రతిపక్షాలపై దాడులా

#### మాజీ మంత్రులు, బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులపై దాడిని ఖండిస్తున్నా

#### మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్



హనుమకొండ, సెప్టెంబర్ 03 ,మేజర్ న్యూస్: ఖమ్మం జిల్లా లో తీవ్ర వర్షాపాతం, వరదలు కారణంగా నీట మునిగిన కాలనీలు, ఇబ్బంది పడుతున్న ప్రజలను పరామర్శించడానికి అదేవిధంగా అండగా నిలిచేందుకు వెళ్లిన మాజీ మంత్రులు హరీష్ రావు, సబితా ఇంద్రా రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులపై కాంగ్రెస్ గుండాల దాడిని ఖండిస్తున్నట్లు మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ప్రజా సేవ చేయాల్సిన సమయంలో ప్రతిపక్షాలపై దాడులా అని ప్రశ్నించారు. బాధితులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ఖమ్మం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ చెందిన ప్రజా ప్రతినిధులు ప్రజల కష్టాల్లో తోడుగా ఉంటున్నారని ఈర్షతోనే దాడికి పాల్పడ్డారని పేర్కొన్నారు. ప్రజలకు ఆపత్కాలంలో అండగా ఉండలేని దద్దమ్మ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని విమర్శించారు. ప్రజలు ఎప్పుడూ క్షేమంగా ఉండాలని బీఆర్ఎస్ పార్టీ కోరుకుంటుందని, కానీ గతంలో దురదృష్టవశాత్తు జరిగిన వరదలు, విపత్తులను కేసీఆర్ సర్కార్ సమర్థవంతంగా ఎదుర్కొందని వివరించారు. చేతగాని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని విమర్శించారు.

## అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం



ఏటూరునాగారం, సెప్టెంబర్ 03( మేజర్ న్యూస్ సూర్య ): మండల కేంద్రం లోని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఖాళీగా ఉన్న ఆర్థిక శాస్త్రం, వాణిజ్య శాస్త్రం, జంతు శాస్త్రం, వృక్షశాస్త్రం, కంప్యూటర్ అపి కేషన్స్ సబ్జెక్ట్ లలో బో ధించే అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ బి .రేణుక మంగళవారం ఒక ప్రకటనలో విలేకరులకు తెలిపారు. పీజీలో జనరల్ క్యాటగిరి వారికి ఓబిసి క్యాటగిరి వారికి 55% మార్కులు, ఎస్సీ ఎస్టీ లకు 50 శాతం మార్కులు సాధించినవారు అర్హులు అని అన్నారు. ఈ నెల ఐదవ తారీకు సెప్టెంబర్ తారీకు , వరకు అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. పీహెచ్డీ, నెట్, సెట్ అభ్యర్థులకు ఎంపికలో ప్రాధాన్యత ఉంటుందని, ఎంపిక కోసం ఇంటర్వ్యూ, డెమో క్లాస్ నిర్వహించబడుతుందని, ఇంటర్వ్యూ, డెమో తేదీలు అభ్యర్థులకు ఫోన్ల ద్వారా తెలియజేయబడుతుందని మరియు అభ్యర్థులు దరఖాస్తులను స్వయంగా కళాశాలలో ఐదవ తారీకు సాయంత్రం 4.30 లోపు సమర్పిం చవలయునని తెలియజేశారు. పూర్తి వివరాలకు ఈ ఫోన్ నెంబర్ కు 7093084347, 9490119483 లలో.. సంప్రదించగలరని తెలిపారు.

## టిఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుని కలిసిన మాజీ ఎంపీపీ చంద్రప్రకాష్



శాయంపేట,సెప్టెంబర్ 3,( సూర్య న్యూస్) : తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన వల్లకటి రాజ్ కుమార్ ను మంగళవారం హైదరాబాదులోని టిఆర్పిఎస్ భవనంలో మాజీ ఎంపీపీ, మాజీ సొసైటీ చైర్మన్, టి ఆర్ పి ఎస్ నాయకులు బాసాని చంద్ర ప్రకాష్ మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలవేసి శాలువాతో సత్కరించారు. పద్మశాలి కులస్తుల సంక్షేమానికి పాటుపడాలని, చేనేత కార్మికుల సమస్యల సాధనకు కృషి చేయాలని కోరారు. దీనిపై రాజ్ కుమార్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు గోషికే యాదగిరి, నిమ్స్ ఆర్ ఎం ఓ డాక్టర్ రమేష్, టి ఆర్ పి ఎస్ మాజీ గౌరవ అధ్యక్షులు వేముల బాలరాజు, మాజీ ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాస్, టిఆర్పిఎస్ నాయకులు నవీన్, గాజు శ్రీనివాస్, హరి పాల్గొన్నారు.

# జంపన్నవాగు పై హైలెవల్ బ్రిడ్జి మంజూరు

### ఎలుబాక,పడిగాపూర్ గ్రామస్థులు అధైర్యపడొద్దు

### చిల్లర రాజకీయాలు చేస్తే సహించేది లేదు

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్

తాడ్వాయి ఆగష్టు 03మేజర్ న్యూస్ సూర్య: జంపన్న వాగు పై హై లెవెల్ బ్రిడ్జి మంజూరు అయిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దేవేందర్ ముదిరాజ్ అన్నారు.మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ గత బీ ఆర్ ఎస్ భుత్వం పది ఏండ్ల కాలంలో ఏ ఒక్క మంత్రి గాని జెడ్పి చైర్మన్ గాని స్థానిక మండల నాయకులు గాని ఎలుబాక జంపన్నవాగు పై హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలని ఒక్కరూ కూడా గత ప్రభుత్వ దృష్టికి తీసుకుపోలేదు అని అన్నారు.స్థానిక ములుగు ఎమ్మెల్యే సీతక్క గత బీఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలనలో దృష్టికి తీసుకుపోయిన పట్టించుకో లేదు. 2023 డిసెంబర్ లో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి సీతక్క చొరవతో గత నాలుగు నెలల క్రితమే ఎలుబాక హైలెవల్ బ్రిడ్జి మం జూరు అయిందని అన్నారు. వర్షాకాలం కారణంగా పనులు నిలుపివేషారాని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,మండల నాయకులు, గ్రామ నాయకులు కావాలని ఎలుబాక,పడిగాపూర్ గ్రామస్థులకు, మహిళలకు తప్పుడు సమాచారం ఇచ్చి ప్రజా ప్రభుత్వం పై విమర్శలు చేయడం సరైంది కాదని వాస్తవాలు ఏంటో తెలుసుకొని మాట్లాడాలని బీఆర్ఎస్ పార్టీ నాయకు లను హేచ్చరించారు.ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ములుగు జిల్లా అభివృద్దే లక్ష్యంగా మంత్రి సీతక్క పని చేస్తున్నారని,కని విని ఎరుగని రీతిలో ఎంతటి పనియినా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు ఏం కావాలో తెలుసుకొని పని చేస్తుందన్నారు.బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు అనవసరంగా తప్పుడు ప్రచారాలు చేస్తే సహించేది లేదని




హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ పాక సాంబయ్య,బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండి ముజఫర్,మాజీ ఎంపిటిసి మొగులపల్లి రవి,సింగల్ విండో డైరెక్టర్లు యానాల సిద్ది రెడ్డి,రంగరబోయిన జగన్,జిల్లా నాయకులు తాండాల శ్రీను,సీనియర్ నాయకులు బండారి చంద్రయ్య,గుమ్మడి నటరాజ్,మండల నాయకులు తాటి మల్లయ్య,శనిగరపు చిరంజీవి,ఆలేటి జైపాల్ రెడ్డి,బండి శ్రీను,ముద్దంగుల విజయ్, కట్ల ఓదెలు( ప్రవీణ్ ) గంట సాయి రెడ్డి,పిట్టల మహేందర్,భూపతి జనార్దన్ తదితరలు పాల్గొన్నారు.

# సోషల్ వెల్ఫేర్ బాలికల హాస్టల్‌లో విద్యార్థినికి డెంగ్యూ..!



చెన్నారావుపేట సెప్టెంబర్ 3 (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట మండల కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ బాలికల కళాశాల (దుగ్గొండి)లో ఓ విద్యార్థినికి డెంగ్యూ పాజిటివ్ వచ్చిన సంఘటన మంగళ వారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇదే పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న ఓ విద్యార్థినికి ఇటీవల జ్వరం రావడంతో వైద్య పరీక్షలు నిర్వహించగా డెంగ్యూ జ్వరం వచ్చినట్లు నిర్ధారణ అయింది. అంతేకాక

### వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యాధికారిని సరోజ

### 19 మందికి రక్త నమూనాల సేకరణ

సంక్షేమ హాస్టల్ లో కొంతమంది విద్యార్థినిలకు జ్వరాలు వస్తున్నాయన్న విష యం తెలుసుకున్న చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సరోజ మంగళవారం సంక్షేమ హాస్టల్ ను సందర్శించి వైద్య శిబిరం నిర్వహిం చారు. విద్యార్థినిలకు వైద్య పరీక్షలను నిర్వహించారు. అనంతరం విద్యార్థిని లకు మందులను పంపిణీ చేశారు. అంతేకాక 16 మంది విద్యార్థినిలకు, ముగ్గురు ఉపాధ్యాయునిలకు రక్త నమూనాలను సేకరించినట్లు తెలిపారు. అదేవిధంగా తరగతి గదులలో, హాస్టల్ పరిసర ప్రాంతాల్లో దోమలు వ్యాప్తి చెందకుండా ఫైర్ మైత్రిన్ మందును పిచికారి చేయించినట్లు తెలిపారు. అలాగే హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ భద్రయ్య, ఎంఎల్ హెచ్ పి లు దయాకుమారి, యమున, హెల్త్ అసిస్టెంట్ లు సురేందర్, శివాజీ, సూపర్వైజర్లు రామేల్, కీర్య, ఏఎన్ఎం పుష్ప, హాస్టల్ ప్రిన్సిపాల్ జయలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ గ్లోరీ, హాస్టల్ హెల్త్ సూపర్వైజర్ అనూష, ఆశా కార్యకర్తలు వసుమతి, మాధవి, శ్రీలత, ఉపాధ్యాయినీలు, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

### వాషింగ్టన్ తెలంగాణ అసోసియేషన్ స్వచ్ఛంద సంస్థ వారిచే

# మండల ప్రాథమిక పాఠశాలకు బెంచీల బహూకరణ

ఏటూరునాగారం, సెప్టెంబర్ 03(మేజర్ న్యూస్ సూర్య ): మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఏటూరునాగారం, నార్త్ పాఠశాల యందు వాషింగ్టన్ తెలంగాణ అసోసియేషన్ అనే స్వచ్ఛంద సంస్థ వారు,మంగళవారం లక్ష నలబై వేల రూపాయల, విలువ కలిగిన,ఇరువై డ్యూయల్ డెస్క్ బెంచీలను బహుకరించారు..ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ ఎటూర్ నాగారం శివం ఉపాధ్యాయ , హాజరై వారి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాషింగ్టన్ తెలుగు అసోసియేషన్ బృందం నార్త్ పాఠశాలను ఎన్నుకొని విద్యార్థుల యొక్క అవసరాలను దృష్టిలో పెట్టుకొని డబుల్ డెస్క్ బెంచీలను ఇవ్వడం చాలా మంచి విషయం అని వారిని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల విద్యార్థులు ఈ వనరులను ఉపయోగించుకొని క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరుకావాలని,విద్యార్థులకు పిలుపునిచ్చారు దాతల యొక్క సహకారంతో పాఠశాలను మరింతగా అభివృద్ధి చేయాలని హాజరైన తల్లిదండ్రులకి సూచించారు.తర్వాత విద్యార్థుల యొక్క అభ్యసన ప్రగతిని పరిశీలించి విద్యార్థులను అభినందించటం జరిగింది. విద్యార్థులు



క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానం పొంది ఉపాధ్యాయలకి తల్లిదండ్రులకి మంచి పేరు తీసుకుని రావాలని కోరారు అంతేకాకుండా విద్యార్థులు




క్రీడలలో నైపుణ్యం సాధించి శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వాషింగ్టన్ తెలంగాణ అసోసియేషన్ బాధ్యులు పన్యాల నాగార్జున రెడ్డి, రాజేష్ ,గిరీష్ రావు అలినేని, నితీష్ కుమార్ గొల్యాల ,లను అభినందిస్తూ ప్రతినిధిగా వచ్చినటువంటి బద్దం సుదర్శన్ రెడ్డిని,పాఠశాల యాజమాన్యం సన్మానంతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎటూరునాగారం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సాంబశివరావు ఉపాధ్యాయులు రమాదేవి, రాంబాబు ,సారంగపాణి,గ్రామ పెద్దలు చిన్నకేశవులు, విశ్వనాథ్ , తిరుపతమ్మ సాయిబాబా దేవాలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు
# మట్టి గణపతులను పూజించాలి



## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్ సెప్టెంబర్ 03 మేజర్ న్యూస్ సూర్య:పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.మంగళవారం ఐడిఓసి కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో కాలుష్య నియంత్రణ మండలి ఆద్వర్యంలో మట్టి గణపతి విగ్రహాల పోస్టర్ ను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మా ట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షిం చాలని అన్నారు. కృత్రిమ ,రంగులు, రసాయనాలతో కూడిన విగ్రహాలు పూ జించి చెరువులలో, కాలువలలో నిమజ్జనం చేయడం వలన జల వనరులు కాలుష్యానికి గురవుతున్నాయని, తద్వారా జలాల్లో నివసించే జీవరాసులు మనుగడ కష్టమవుతుందని తెలిపారు. మట్టితో చేసిన విగ్రహాలను పూజించి చెరువులు కలుషితం కాకుండా కాపాడుకోవాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన తెలిపారు. ఈ నెల 6వ తేదిన జిల్లాలోని ప్రధాన కూడళ్ళలో 8 అంగుళాల మట్టి గణపతి లను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి సీఈవో విజయలక్ష్మి, కాలుష్య నియంత్రణ మండలి ఏఈ సుభాష్ , పరిశ్రమల శాఖ జిఎం సిద్దార్థ రెడ్డి, డీఈఓ రాజేందర్, బిసి, ఎస్సి సంక్షేమ అధికారులు శైలజ, సునిత, ఉద్యానవన శాకాధికారి సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకుల విశిష్టతను తెలిపేందుకు డిగ్రీ విద్యార్థులకు క్విజ్ పోటీలు

జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 03, మేజర్ న్యూస్: రిజర్వ్ బ్యాంక్ ఏర్పడి 90 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న శుభ తరుణంలో జాతీయ స్థాయిలో ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలోని డిగ్రీ విద్యార్థులకు క్విజ్ పోటీ లు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీధర్ ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ క్విజ్ కార్యక్రమాలపై రూపొందించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఆర్బీఐ నిర్వహిస్తున్న క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ బహుమతిగా 10 లక్షల రూపాయలు, ద్వితీయ బహుమతిగా 8లక్షలు, తృతీయ బహుమతిగా 6 లక్షలు అందించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు సెప్టెంబర్ 17వ తేదీ లోపు ఠీఠీఠీ.టఙజీ90ఙ్జీ.జీః వెబ్సైట్ ద్వారా ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, సెప్టెంబర్ 19వ తేదీ నుండి 21వ తేదీ వరకు పోటీపరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇతర వివరాలను సంబంధిత కళాశాలల నిర్వహకులకు అందజేస్తామని అందుకు విద్యార్థులను సంసిద్ధం చేయాలని సూచించారు.



# వరద ముప్పు ప్రాంతాల పరిశీలన



తాడ్వాయి ఆగష్టు 03మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని పడిగాపూర్, ఏలుబాక జలదిగ్బంధం ఉన్నందున నిత్యవసర సరుకులు, జ్వరాల బారిన పడిన వారికి వైద్యం అందించనైనదని మండల స్పెషల్ ఆఫీసర్ డి.ఎం. అండ్ హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్,మంత్రి సీతక్క ఆదేశాల ప్రకారం పడిగాపూర్,ఏలుబాక జలదిగ్బంధం గ్రామాలను. పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తుల సమస్యల తెలుసుకున్నారు.ముఖ్యంగా రవాణా సౌకర్యం బాగా లేనందున నిత్యావసర సరుకులు, అనారోగ్య సమస్యలు ఏర్పడినప్పుడు ఇబ్బంది అవుతుందని అలాగే కొంగలమడుగు బ్యాక్ వాటర్ రోడ్డుపైకి రావడం వలన రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని,గ్రామంలో ఉన్న ఒక చింత చెట్టు ఎప్పుడు కూలుతుందో తెలియదనే భయం ఉందని, ఈజీఎస్ డబ్బులు పోస్ట్ డిపార్ట్మెంట్ వాళ్లు సరిగా ఇవ్వడం లేదని రవాణా సౌకర్యం కల్పించడానికి గౌరవ మంత్రివర్యులు ఇటీవలే మొదట వర్షాలు వచ్చినప్పుడు చింతల్ క్రాస్ వద్దకు వచ్చినప్పుడు బ్రిడ్జి మంజూరు అయ్యిందని స్వయంగా ప్రకటించారు. రోడ్డు పైకి వచ్చిన నీటిని తొలగిస్తామని ,ఎట్టి పరిస్థితుల్లో ప్రజలు భయభ్రాంతులకు గురి కావద్దని ఎమర్జెన్సీ ఉంటే జ్వరాలు,వాంతులు ఇటువంటి వాటిని త్వరిత గతిన తీర్చవచ్చని కొడిశల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులచే మెడికల్ క్యాంపు కూడా నిర్వహించి దాదాపు 237 మందిని పరీక్షించగా అందులో 32 మందికి జలుబు దగ్గు, జ్వరం ఉన్నట్లు గుర్తించి అందరికీ మలేరియా ఆర్డిటి, డేంగి ఆర్డిటి,పది మందికి పరీక్షలు నిర్వహించారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని దోమ తెరలను పగలు రాత్రి పడుకునేటప్పుడు తప్పకుండా వాడాలని ఇండ్లలో నీరు నిల్వ ఉంచే గోలాలను తొట్లను, డ్రమ్ములను ప్రతి మూడు నుండి నాలుగు రోజులకు పడబోయాలని సూచించారు .ఈ కార్యక్రమంలో తాహ సిల్దార్ రవీందర్,ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, ఎంపీ ఓ శ్రీధర్ రావు, సెక్రెటరీ ధర్మేందర్,కాక లింగయ్య,ఎల్లయ్య,కృష్ణ ఐలయ్యలు తదితరులు పాల్గొన్నారు.





## ఆపద సమయంలో స్వచ్ఛంద సంస్థలు సహాయం చేయడానికి ముందుకు రావాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



తాడ్వాయి, ఆగస్టు 03 (మేజర్ న్యూస్ సూర్య) : ఆపద సమయంలో స్వచ్ఛంద సంస్థలు సహాయం చేయడానికి ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి ఎస్ అన్నారు. మంగళవారం తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామంలో వర్షాల ద్వారా నష్టపోయిన 16 కుటుంబాలకు టార్పాలిన్, 14 రకాల నిత్యవసర సరుకులను జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ఆర్ డి టి సంస్థ ప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆపద సమయంలో సహాయం చేయడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని వారికి ప్రోత్సాహం అందించడం జరుగుతుందని తెలిపారు. కొండపర్తి గ్రామంలో రెండు రోజులు కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న 16 గృహాలకు వారి కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందని త్వరలోనే ప్రభుత్వం నుంచి కూడా నష్టపరిహారం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల స్పెషల్ ఆఫీసర్ డిఎం హెచ్ ఓ డాక్టర్ అలెం అప్పయ్య, స్థానిక తహసిల్దార్ రవీందర్, ఆర్డిటి సంస్థ ప్రతినిధులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ ఇరుప సునీల్ దోర మాది సొసైటీ చైర్మన్ పాక సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓసి త్రీ లో ప్రారంభం కాని బొగ్గు ఉత్పత్తి



గణపురం సెప్టెంబర్ 03 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని పరశురాంపల్లి సమీపంలోనున్న ఓసి త్రీ గనిలో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయి నాలుగు రోజులవుతుంది. భారీ వర్షాల నేపథ్యంలో పని స్థలాల్లో భారీగా వరద నీరు నిలిచి ఉండడంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. దీంతో వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి ఆటంకం కలిగింది. కార్మికులు కూడా విధులకు వెళ్లడం లేదు. వర్షాలు తగ్గుముఖం పట్టి రెండు మూడు రోజులు ఎండలు కొడితేనే పని స్థలాల్లో వాహనాలు తిరిగే అవకాశం ఉంటుందని కార్మిక వర్గాలు తెలిపారు. బొగ్గు ఉత్పత్తి నిలిచిపోవడంతో సింగరేణి సంస్థకు పెద్ద ఎత్తున నష్టం వాటిల్లనుంది

# మట్టి విగ్రహాలను ప్రతిష్టించేలా అందరిని ప్రోత్సహించాలి

### వినాయక చవితికి ప్రతి ఒక్కరూ
### మట్టి గణపతులనే ప్రతిష్టించి పూజించాలి
### మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరించిన
### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




వరంగల్ టౌన్, సెప్టెంబర్ 03, మేజర్ న్యూస్: వినాయక చవితికి ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను ప్రతిష్టించి పూజించాలని, మట్టి విగ్రహాలనే ప్రతిష్టించేలా అందరిని ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పిలుపునిచ్చారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలసి వినాయక చవితి పండుగను పురస్కరించుకొని పర్యావరణం పై అవగహన కల్పించేందుకు మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకోని పర్యావరణాన్నీ కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.విగ్రహాల తయారీలో కృత్రిమ రంగులు, రసాయనాల వినియోగం వల్ల జల వనరులు కాలుష్యానికి గురవుతున్నాయని తెలిపారు.

కృత్రిమ రంగులు, రసాయనాలతో చేసిన విగ్రహాలను మానివేసి మట్టితో చేసిన విగ్రహాలను పూజించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాలలో భాగాంగ 8 అంగుళాల మట్టి గణపతి లను అందించి పర్యావరణంపై అహగహన కార్యక్రమాలను తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి వారిచే నిర్వహంచడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రతి జిల్లాకు 2 వేల మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మట్టి విగ్రహాలను పూజించి చెరువులను కాలుష్యం కాకుండా కాపాడుకోవాలని సూచించారు. అవగాహన కార్యక్రమాలలో భాగంగా రాష్ట్ర వ్యాప్తం గా పర్యావరణ గణేష్ పోస్టర్ల ప్రదర్శన ద్వారా పర్యావరణ సందేశాలతో ప్రదర్శన, ప్రచార కార్యక్రమాలు చేపట్టేందుకు కాలుష్య నియంత్రణ మండలి సిద్ధమవుతుం దన్నారు. చెరువుల్లో మట్టి మేటలను తొలిగించటానికి, చెరువులో స్వచ్ఛత కాపాడటానికి వినాయక చవితి సందర్భంగా ప్రజలు భక్తులు నడుం బిగించాలన్నారు. మట్టి తో వినాయక విగ్రహాలు తయారు చేసి భక్తితో చెరువులో నిమజ్జనం చేయాలన్నారు. కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సునీత, జిడబ్ల్యూ ఎంసీ ఆదనవు కమిషనర్ రాజేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

---

### ఎలాంటి ఆపద సమయాల్లోనైనా
### 'కొండా దంపతుల' ఇంటి తలుపులు
### ఎల్లవేళలా తెరిచే ఉంటాయి
### మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు



వరంగల్ టౌన్, సెప్టెంబర్ 03 ,మేజర్ న్యూస్: ఎలాంటి ఆపద సమయాల్లోనైనా కొండా దంపతుల ఇంటి తలుపులు ఎల్లవేళలా తెరిచే ఉంటాయని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు అన్నారు. మంగళవారం హనుమకొండ రాంనగర్ లోని కొండా దంపతుల క్యాంప్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ప్రజల నుంచి విజ్ఞప్తులను వినతులను స్వీకరిస్తు ప్రజల సమస్యలను సావధానంగా వింటూ సంబంధిత శాఖల అధికారులతో అప్పటికప్పుడే ఫోన్ లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. దీర్ఘకాలంగా వేచి చూస్తున్న తమ సమస్యలు పరిష్కారానికి నోచుకోవడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ ఎలాంటి ఆపద సమయాల్లోనైనా ప్రజలకు ఎల్లవేళలా కొండా దంపతుల ఇంటి తలుపులు తెరిచే ఉంటాయని కొండా మురళీధర్ రావు తెలిపారు. ఏ సమస్యలున్నా ప్రజలు ఎలాంటి పైరవీలు చేయకుండా నిరభ్యంతరంగా తనను సంప్రదించ వచ్చునని తెలిపారు. కార్యకర్తలకు నాయకులకు ఏ ఆపద వచ్చిన కొండా దంపతులు కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు ప్రజలకు మరోసారి స్పష్టం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

---

# పునరావాస కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ సత్య శారద

వరంగల్ టౌన్ , సెప్టెంబర్ 03 , మేజర్ న్యూస్: పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న నిర్వాసితులు పునరావాస కేంద్రాలను విడిచి వెళ్లకూడదని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.భారీ వర్షాలు కురుస్తున్న ప్రస్తుత నేపథ్యం లో పోతన రోడ్ లోగల మార్వాడి మందిర్ తో పాటు కరీమాబాద్ ప్రభుత్వ పాఠశాల లో ఆశ్రయం పొందుతున్న ముంపు బాదితుల ను కలెక్టర్ మంగళవారం క్షేత్ర స్థాయిలో పర్యటించి వారితో మాట్లాడి ధైర్యం గా ఉండాలని భరోసా కల్పించారు. వరద నీరు తగ్గే వరకు కేంద్రాల్లో ఉండాలని కోరారు. అధికారులు కల్పించిన సౌకర్యాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకొని కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో ఇళ్లలోకి నీరు చేరిన ఎన్టిఆర్ నగర్, సాయినగర్ కాలనీ, బృందావన్ కాలనీ సంతోష్ మాతా కాలనీ వాసులకు పోతన రోడ్ లో గల రాందేవ్ సచదేవ్ మార్వాడి మందిర్ లో ఆశ్రయం కల్పించామని తెలిపారు.డికే నగర్, ఎన్ఎన్ నగర్ కు చెందిన ముంపు బాధితులు కరీమాబాద్ ప్రభుత్వ పాఠశాల లో ఆశ్రయం ఏర్పాటు చేయడం జరిగిందని, వారికి రెవెన్యూ శాఖ పర్యవేక్షణలో బల్దియా ఆధ్వర్యంలో మంచి నీటి సౌకర్యం, అల్పాహారం, భోజనం అందజేయడం తో పాటు దుప్పట్లను అందించామని పేర్కొన్నారు. అనారోగ్యం బారిన పడకుండా ఉండటానికి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వాతావరణ శాఖ (ఐఎండి)ముందస్తు సమాచారం మేరకు ఈ నెల 5 న మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ చేసిన నేపద్యం లో అధికారులు ప్రజలు అప్రమత్తం గా ఉండాలని పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. పరిస్థితులు చక్కబడే వరకు ప్రజలు పునరావాస కేంద్రాలను విడిచి వెళ్లకూడదని పరిస్థితులు చక్కబడే వరకు అక్కడే ఉండాలని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు తమ స్వంత గృహాలకు వెళ్లే క్రమం లో బాధితులకు ప్రభుత్వం తరపున నిత్యావసర సరుకులు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమం లో బల్దియా సి ఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, తహసీల్దార్ లు ఇక్బాల్, నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు





# మృతుల కుటుంబాలకు అండగా బిజెపి పార్టీ

## మృతుల కుటుంబాల పరామర్శ

## బిజెపి జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం

తాడ్వాయి ఆగష్టు 03మేజర్ న్యూస్ సూర్య: మృతుల కుటుంబాలకు అండగా బిజెపి పార్టీ ఉంటుందని బిజెపి జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం అన్నారు. మండలంలో రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాల విపత్తుల కారణంగా మృతి చెందిన కుటుంబాలను మంగళవారం పరామర్శించారు.కాల్వపల్లి గ్రామానికి చెందిన పశువుల కాపారి వాగులో కొట్టుకుపోయి మృతి చెందిన జేరిపోతుల మల్లికార్జున్ కుటుంబాన్ని, నార్లాపూర్ లో పిడుగుపాటుకు మృతి చెందిన పుట్ట మహేష్ కుటుంబాలను ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు ప్రభుత్వం నుండి తక్షణ సహాయం కింద వెంటనే అందించాల్సిన ఆర్థిక సహాయాన్ని ఇప్పటివరకు అందిచకపోగా స్థానిక తహశీల్దార్ కి ఫోన్ చేసి అడిగారు.వాళ్ళకి సహాయం చేయకపోవడం దురదృష్ట కరమని,స్థానిక మంత్రిగా ఉన్న జిల్లాలో అధికారుల నిర్లక్ష్యాలకు గల కారణాలు ఏంటని,వెంటనే ఆ రెండు కుటుంబా లకు తక్షణ సహాయం కింద ఆర్థిక సహాయం వెంటనే చేయాలని ప్రభుత్వం ఆ రెండు కుటుంబాలకు 10 లక్షల ఎక్సుగ్రేషియా అందించాలని ప్రభుత్వాన్ని,స్థానిక మంత్రిని కోరారు.ఎక్సుగ్రేషియా వచ్చేలా అధికారులు వాళ్ళ వివరాలు ప్రభుత్వానికి పంపించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన



కార్యదర్శులు భర్తపురం నరేష్,శ్రీమంతుల రవీంద్ర చారి,నియోజకవర్గ కన్వీనర్ జాడి వెంకట్, జిల్లా ఉపాధ్యక్షులు జినుకల కృష్ణాకర్,ఏనుగు రవీందర్ రెడ్డి,మండల సభ్యత్వ నమోదు కన్వీనర్ డ్యాగల సతేందర్,మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి లక్ష్మణ్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాదరి శ్రీకాంత్,ఆలెం శ్రీను,మొక్క నరేష్,దేవ్ సింగ్,నారాయణ, సుధాకర్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి: డాక్టర్ శ్రీకాంత్



వెంకటాపూర్(రామప్ప) సెప్టెంబర్ 3 మేజర్ న్యూస్ సూర్య: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వెంకటాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చీర్ల శ్రీకాంత్ అన్నారు. మండలంలోని జవహర్ నగర్, రామంజపూర్, అడవి రంగాపూర్ గ్రామాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి 152 మంది కి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి రక్త పరీక్షలు చేసి మందులను అందజేశారు. అనంతరం ఇంటింటి ఫీవర్ సర్వేను చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ వర్షాకాలం సందర్భంగా గత కొన్ని రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున ఇంటి పరిసరాలలో నీరు నిలువ లేకుండా చూసుకోవాలని అన్నారు. పరిసరాలలో నీరు నిల్వ ఉంటే వాటిపై దోమల ఆవాసాలు ఏర్పాటు చేసుకొని మలేరియా డెంగ్యూ వంటి ప్రాణాపాయ రోగాలకు దారి తీస్తాయని తెలిపారు. ప్రతిరోజు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దాంతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అన్నారు. ఏవైనా అనారోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే స్థానిక ఆరోగ్య ఉపగేంద్రానికి వెళ్లి అక్కడ ఉన్న వైద్య సిబ్బందిని సంప్రదించాలని పరిస్థితి విషమంగా ఉంటే వెంటనే మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి రక్త పరీక్షలు చేయించుకొని వైద్య సహాయం పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డాక్టర్ చందన, డాక్టర్ డాక్టర్ సంఘమిత్ర, డాక్టర్ భవ్య, హెచ్ వి పుష్పకుమారి, ఏఎన్ఎంలు స్వర్ణలత, ఫాతిమా, కనకలక్ష్మి, సుశీల, శోభ రాణి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.







# కేజీబీవీ పోస్టల భర్తీలో అవకతవకలు

## -విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ రవి డిమాండ్

మంగపేట, సెప్టెంబర్ 3, సూర్య(మేజర్ న్యూస్): ములుగు జిల్లాలోని కేజీబీవీ పోస్టుల భర్తీలో అవకతవకలు జరిగాయని ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి ఆరోపించారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా టి ఎల్ రవి హాజరై మాట్లాడుతూ ములుగు జిల్లాలోని కస్తూర్బా గాంధీ పాఠశాల లలో గత సంవత్సరం స్కావెంజర్, అటెండర్, అకౌంటెంట్, టీచింగ్ స్టాప్, ఉద్యోగాల భర్తీలో గత ప్రభుత్వం, అవినీతి అధికారుల అండదండతో వారి బంధువులను, కార్యకర్తలను నియమించుకున్నారని ఆరోపించారు. దీనిపై వెంటనే ఏసీబీతో అధికారులతో పూర్తి సమగ్ర విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనియెడల విద్యార్థులంతా ఏకమై పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు భైరేశ్, స్వామి, బాలిశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేసిన రైతులు



దంతాలపల్లి(సూర్య మేజర్ న్యూస్)సెప్టెంబర్ 03 : మండలం లోని కుమ్మరికుంట్ల గ్రామానికి చెందిన ఏనేకుంట చెరువు కింద భూములు ఉన్న రైతులు చెరువు కట్టను కాపాడాలని మంగళవారం తహసీల్దార్ శ్రీలత,ఎంపీడీవో వివేక్ రామ్ లకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఏనేకుంట చెరువుకు ఎన్ని భారీ వర్షాలు వచ్చినా కట్టకు ఎలాంటి ముప్పు రాలేదని, ముదిరాజులు చేపలు బయటికి వెళ్లకుండా ఉండాలనే ఉద్దేశంతో మత్తడి వద్ద పిల్లర్లు పోసి జాలీని ఏర్పాటు చేయడం ద్వారా గత మూడు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు చెత్త జాలీకి అడ్డు రావడంతో నీరు నిల్వ ఉండి కట్ట మైసమ్మ గుడి వద్ద కట్ట తెగే పరిస్థితి వచ్చిందని, దీని ద్వారా ప్రమాదవశాత్తు కట్ట తెగితే చెరువు ఆయకట్టు కింద ఉన్న వంద మంది సన్నచిన్నకారు రైతులకు తీవ్ర నష్టం వాటిల్లే పరిస్థితి వచ్చిందని వెంటనే ముదిరాజ్లు ఏర్పాటు చేసినటువంటి జాలీలను తొలగించి రైతులను ఆదుకోవాలని వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు .కార్యక్రమంలో తండా చిన్న రాములు,శ్రీను ,సోమయ్య, కృష్ణ, లింగన్న, వీరయ్య, రామనాథం, వెంకటయ్య, గౌరయ్య, రమేష్,ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చెన్నారావుపేట గ్రామంలో ఓ వ్యక్తికి డెంగ్యూ

## దోమల మందును పిచికారి చేసిన వైద్య సిబ్బంది



చెన్నారావుపేట సెప్టెంబర్ 3 (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తికి డెంగ్యూ పాజిటివ్ వచ్చింది. దీంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది డెంగ్యూ జ్వరం నిర్ధారణ అయిన వ్యక్తి ఇంటికి వెళ్లి దోమల మందును పిచికారి చేయించారు. అలాగే ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల పై వివరించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని సరోజ మాట్లాడుతూ గ్రామస్తులు తమ ఇంటి పరిసరాలలో దోమల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ భద్రయ్య, హెల్త్ సూపర్వైజర్లు రామేల్, కీర్య, హెల్త్ అసిస్టెంట్లు సురేందర్, శివాజీ, ఆశ కార్యకర్తలు వసుమతి, మాధవి, శ్రీలత, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన సంఘ సభ్యులు



శాయంపేట, సెప్టెంబర్ 3, ( సూర్య న్యూస్ ) : మండల కేంద్రానికి చెంది న సాయిబాబా పొదుపు మహిళా సంఘం సభ్యురాలు వల్పదాసు స్వరూప కుమారుడు ప్రశాంత్ (26) ఇటీవల రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చందడంతో విషయం తెలుసుకున్న తోటి సంఘం సభ్యులు మంగళవారం వారి కుటుంబాన్ని సందర్శించి ప్రశాంత్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం కుటుంబ సభ్యులకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు చిందం నిర్మల, సామల కవిత, బాసాని వనమాల, ధనలక్ష్మి, వంగాల రజిత, రాధాబాయి, శ్రీజ, రమ పాల్గొన్నారు.

# వర్షానికి దెబ్బతిన్న పత్తిపంట పరిశీలన

## మండల వ్యవసాయ అధికారి వాహిని



దంతాలపల్లి,(సూర్య మేజర్ న్యూస్) సెప్టెంబర్ 0 3 దంతాలపల్లి మండలంలోని దంతాలపల్లి,బీరిశెట్టిగూడెం,దాట్ల గ్రామాలలో గత మూడు రోజుల నుండి కురిసిన భారీ వర్షాలకు నీట మునిగి దెబ్బతిన్న వరి,పత్తి పంటలను మంగళవారం మండల వ్యవసాయ శాఖ అధికారి వాహిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.మండలంలో సుమారు 350 ఎకరాల పైగా వరి,250ఎకరాల పైగా పత్తి పంట నీట మునిగిందని ప్రాథమికంగా గుర్తించడం జరిగిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు దీక్షిత్ కుమార్,శిరీష ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ యంత్రాంగం అందించిన సేవలు ప్రశంసనీయం



మహబూబాద్ రూరల్, సెప్టెంబర్ 03 ,మేజర్ న్యూస్: మహబూబాబాద్ జిల్లాలో తీవ్ర వర్షాలు కురుస్తున్న సందర్భంలో జిల్లాపోలీసు యంత్రాంగం అందించిన సేవలు ప్రశంసనీయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని అభినందించారు.సీతరాంతండలో సీరోలు ఎస్ఐ నరేష్ అందించిన సేవలను ప్రత్యేకంగా అభినందించడంతో పాటు, రాళ్ల వాగులో డిసియంతో సహా కొట్టుకపోయిన నలుగురిని కాపాడడంతో పాటు, ఆకస్మాత్తుగా రైళ్ళు ఆగిపోవడంతో అష్టకష్టాలు పడిన వేలాది మందికి అన్న పానీయలు అందించడంలో ప్రత్యేక చొరవ చూపిన మహబూబాబాద్ టౌన్ సిఐ దేవేందర్, రూరల్ సిఐ సర్వయ్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సత్కరించారు. జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ ను ప్రత్యేకంగా ప్రశంసించిన సియం, భవిష్యత్ లోనూ ఇదే పని తీరును జిల్లాపోలీస్ యంత్రాంగం కొనసాగించాలని పిలుపునిచ్చారు.







## ఇదేమి రోడ్డు బాబోయ్..

### బురదలో నడవలేక పోతున్నాం

### పట్టించుకోని గ్రామ అధికారులు



ఖానాపూరం సెప్టెంబర్ 03, సూర్య మేజర్ న్యూస్ : ఖానాపూరం మండలంలోని బుదరావుపేట గ్రామంలో తల్లాగడ్డ (పోచారం )కాలనీలో గత నాలుగు రోజులు గా కురుస్తున్న వర్షానికి రోడ్డు అంత కూడా బురదతో నిండి నడవలేక పోతున్నాం అని ఆ కాలనీలోని ప్రజలు నానా తాంటలు పడుతున్నారు. తాళ్లలగడ్డ కాలనీ లో రైతులు పంటపొలాలకు పోవాలన్నా, విద్యార్థులు బడి కి వెళ్లాల్లన్న, ముసలి వాళ్ళు బయటకు రావాలన్న చాలా ఇంబ్బంది గా ఉందని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ అధికారులు ఎందుకు పట్టించువడం లేదు,విద్యార్థులు బడికి వెళ్తుంటే మధ్యలో బట్టలన్ని బురదపడి వెనుకకు తిరిగి రావాల్సివస్తుంది అని తల్లిదండ్రులు వాపోతున్నారు. ఈప్పటికైనా గ్రామ పంచాయతీ కార్యదర్శి పట్టించుకోని ఈ రోడ్డు సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు.

# సిండికేట్ బలోపేతానికి అధికారుల సహకారం

## మామూళ్ల మత్తులో ఎక్సైజ్ శాఖ

రఘునాథపల్లి సెప్టెంబర్ 3 మేజర్ న్యూస్ సూర్య:-మండలంలో మద్యం సిండికేట్ కు ఎక్సైజ్ అధికారుల ప్రోత్బలం విపరీతంగా పెరిగిపోయింది. బెల్ట్ షాపులను నిర్మూలించాల్సిన అధికారులే వాటిని ప్రోత్సహిస్తూ సిండికేట్ ను బలోపేతం చేస్తున్నారు. సిండికేట్ పరిధిలోకి రాని మద్యం వ్యాపారులను బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. బెల్టు నిర్వాహకులు సిండికేట్ షాప్ లోనే మద్యం తీసుకెళ్లాలని లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. మండలంలో నాలుగు మద్యం దుకాణాలు ఉండగా అందులో మూడు మండల కేంద్రంలో ఉంటే ఒకటి, నిడిగొండలో ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడే కొద్ది రోజుల ముందే కొత్త మద్యం దుకాణాలు ఏర్పాటయినాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం బెల్ట్ షాపులపై ఉక్కు పాదం మోపినప్పటికీ తదనంతరం బెల్టు యధాతథంగా కొనసాగుతుంది. గ్రామాలు మరియు మండల కేంద్రంలో అడుగడుగున బెల్టు షాపులతో నిత్యం మద్యం అందుబాటులో ఉంటుంది. కొన్ని గ్రామాలు స్వచ్ఛందంగా మద్యపాన నిషేధాన్ని పాటిస్తూ బెల్టు దుకాణాలు మూసి వేయిస్తున్న బెల్టు నిర్వాహకులతో సిండికేట్ వ్యాపారులు కుమ్మక్కై రహస్యంగా మద్యం అమ్మకాలు కొనసాగిస్తున్నారు. రఘునాథ పెల్లికి ఒకవైపు ఖిలాషాపూర్, మండల గూడెం, అశ్వరావుపల్లె, మేకల గట్టు మరియు తాండాలు ఉండగా మరోవైపు కంచనపల్లి, బానాజీ పేట, గబ్బెట, కోడూరు, రామన్నగూడెం






ఉన్నవి. కాగా గతంలో ఒక వైపే మద్యం షాపులు ఉండేవి. ఇప్పుడు కొత్తగా కంచనపెళ్ళి మార్గాన ఒక వైన్స్ ను ఏర్పాటు చేశారు. ఈ వైన్స్ నూతన హంగులతో ఏర్పాటు చేసేసరికి మద్యం ప్రియుల ఆకర్షణకు గుర్పైంది.

### లిక్కర్ డాన్ ఆగయా...

టెండర్ దక్కని ఒక బడా మద్యం డీలర్ ఒక షాపును అదిక ధరకు చేజిక్కించుకున్నాడు. సిండికేట్ ఏర్పాటు చేశాడు మిగతా షాపులకు నెలకు తలా ఇస్తున్నాడు. రెండు నెలలు సాఫీగా సాగింది హంగులతో ఏర్పాటైన వైన్స్ కు గిరాకీ తగ్గింది.

### 'రాయబారం'...

బెల్టు షాపులను నిర్మూలించాల్సిన అధికారులు మామూళ్లకు అలవాటు పడి వారే బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్నారు . సిండికేట్ లో చేరని దుకాణ యజమానులను సైతం భయభ్రాంతులకు గురిచేసి వారిని సిండికేట్ గా మారే ప్రయత్నం అధికారులే దగ్గరుండి చేస్తున్నారు. సంపూర్ణ మద్యపాన నిషేధం ప్రకటించుకున్న గ్రామాలలో సైతం బెల్టు షాపులను ప్రోత్సహిస్తున్నారు. ఈ మధ్యలో సిండికేట్ లో నేను ఉండను అంటూ తెలిపిన ఒక మద్యం వ్యాపారిని బెదిరింపులకు గురి చేసిన సంఘటనలు ఉన్నాయి. సిండికేట్ దారులు ఆ డీలర్ పై అన్ని రకాల 'హస్త్రాలను'ప్రయోగిస్తున్నారు. ఆ షాపు ముందు తనిఖీలను ఏర్పాటు చేస్తున్నారు. బెల్టు నిర్వాహకులు ఎవరైనా ఆ షాపులో కొనుగోలు చేస్తే వారిపై దాడులు చేస్తున్నారు. ఆఖరికి ఆ శాఖ సర్కిల్ స్థాయి అధికారి కూడా వారిని సిండికేట్ లో కొనసాగాలని హుకుం జారీ చేస్తున్నట్లు సమాచారం. ఏదేమైనా అధికారులు సిండికేట్ కు సహకరించకుండా బెల్టులను నిర్మూలించాలని ప్రజలు కోరుతున్నారు.